క్లుప్తంగా

బైపాస్ రోడ్డులో ఆక్రమణల తొలగింపు



ఆక్రమించిన దుకాణాలను తొలగిస్తున్న పొక్లెయిన్

వేటపాలెం: ఒంగోలు–కత్తిపూడి జాతీయ రహదారిలో వేటపాలెం బైపాస్ రోడ్డు వద్ద ఆక్రమణలను నేషనల్ హైవే ఆథారిటీ సిబ్బంది గురువారం తొలగించారు. బైపాస్ రోడ్డు కిరువైపుల ఆక్రమించి కొందరు దుకాణాలు ఏర్పాటు చేశారు. దీనిపై కొంత మంది జిల్లా కలెక్టర్‌కి, ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు ఫిర్యాదులు చేశారు. స్పందించిన అధికారులు రహదారికి ఇరువైపుల ఆక్రమించి వేసిన దుకాణాలను పొక్లెయిన్ సాయంతో తొలగించారు. మరి కొంత మంది కిస్వచ్ఛందంగా తొలగించుకోవడానికి అవకాశం ఇచ్చారు.

నేడు యూటీఎఫ్ మండల సమావేశం

కారంచేడు: కారంచేడు మండల యూటీఎఫ్ సమావేశంను శుక్రవారం సాయంత్రం నిర్వహించనున్నట్లు యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీ రమేష్‌రెడ్డి, పావులూరి శ్రీనివాసరావులు ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4:30 గంటల నుంచి స్థానిక యూపీ పాఠశాలలో మండల సమావేశంతో పాటు, మండలశాఖ ఎన్నిక నిర్వహిస్తామని, ఎన్నికల పరిశీలకుడిగా యూటీఎఫ్ జిల్లా నాయకత్వం నుంచి బండి భిక్షాలు హాజరవుతారన్నారు. యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు తప్పకుండా హాజరుకావాలని వారు కోరారు.

ప్రజా వ్యతిరేక చట్టాన్ని రద్దు చేయాలి

చీరాల రూరల్: ప్రజా వ్యతిరేక చట్టం (ఏపీ లాండ్ టైట్లింగ్ యాక్టు–2023)ను రద్దుచేయాలని కోరుతూ గురువారం చీరాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు భవన సముదాయాల ముందుగల చీరాల–వాడరేవు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరవ రమేష్‌బాబు, కొందరు సీనియర్ న్యాయవాదులు మాట్లాడారు. స్థిరాస్తులకు సంబంధించిన తగాదాలు ప్రస్తుతం కోర్టుల పరిధిలో వ్యాజ్యాలు జరుతుగున్నాయని, కోర్టులు ఆయా తగాదాలను, దావాలను నిశితంగా పరిశీలించి తీర్పులు వెల్లడిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన యాక్టును తక్షణమే రద్దు చేయాలని వారు కోరుతున్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

మేదరమెట్లకు చేరిన రాములోరి అక్షతలు



అక్షతలను తీసుకువస్తున్న భక్తులు

మేదరమెట్ల: అయోధ్య రాములవారి సన్నిధి నుంచి అక్షతలు కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల తూర్పుపాలెంలో గల రామాలయం వద్దకు గురువారం చేరుకున్నాయి. మండలంలోని రాములవారి భక్త బృందం సభ్యులు సెంటరులోని నాభిశిల నుంచి ఊరేగింపుగా శ్రీరామ నామాలతో నినాదాలు చేస్తూ రామాలయం వద్దకు చేరుకొని స్వామివారి అక్షతలను దేవస్థానంలో పూజారికి అందజేశారు. కార్యక్రమంలో సాతులూరి భావన్నారాయణ, దాసరి సుబ్బారావు, మహిళలు పాల్గొన్నారు.

ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం

చీరాల రూరల్: ఆర్వో ప్లాంట్ మంచినీటిని విద్యార్థులు వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కాలేజిలో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలేజి కరస్పాండెంట్ శీలం విద్యాసాగర్ మాట్లాడారు. కాలేజిలో ప్రిన్సిపల్‌గా పనిచేసి పదవి విరమణ పొందిన జి. ఎజ్రా విద్యార్థుల సౌకర్యార్థం ఎంతో దాతృత్వంతో మంచినీటి ప్లాంటు ఏర్పాటు చేశారని, మంచినీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన విద్యా విధానంపై అవగాహన తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో

అద్దంకి రూరల్: ఉపాధ్యాయులు నూతన విద్యా విధానం (ఎన్ఈపీ) గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎంఈవో 1,2 బీ. సుధాకర రావు, గంగాధర్ అన్నారు. గురువారం అద్దంకిలోని కాకానిపాలెం జెడ్పీ హైస్కూల్‌లో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. విద్యలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. డ్రాప్ అవుట్ విద్యార్థులు లేకుండా చూడాలని, ఉపాధ్యాయులు లెసన్ ప్లానింగ్, డైరీలను తప్పకుండా రాయాలని సూచించారు. కార్యక్రమంలో నాలుగు కాంప్లెక్స్‌ల చైర్మన్‌లు, సీఆర్‌పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనం

- మళ్లీ సీఎం జగనన్నే
- ఉత్సాహంగా 'వై ఏపీ నీడ్స్ జగన్'



దేశాయిపేటలో సంక్షేమ క్యాలండర్ ప్రదర్శిస్తున్న నాయకులు



ద్రోణాదులలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకుడు

అద్దంకి రూరల్/బల్లికురవ: రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనం సృష్టించడం ఖాయమని వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. గురువారం పలు మండలాల్లో ఆ పార్టీ ఆధ్వర్యంలో ' వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న సీఎం జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని మండల పార్టీ అధ్యక్షుడు గుజ్జుల జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఏపీ శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య ఆదేశాల మేరకు గురువారం మండలంలోని తిమ్మాయపాలెం సచివాలయం వద్ద 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. నీటి సంఘం అధ్యక్షుడు మన్నం శ్రీనివాసరావు లబ్ధిదారుల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఇస్తర్ల వెంకట్రావు, సచివాలయ కన్వీనర్లు డీ తిరుపతమ్మ, ఏ. శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ ఉప్పుటూరి సాంబిరెడ్డి, సిద్ధయ్య, జే. హరికృష్ణ పాల్గొన్నారు.

➤ బల్లికురవ మండలం మల్లాయపాలెం గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా జిల్లా రైతు, మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఈవోఆర్డీ దాసరి సుమతి, సర్పంచ్ జూపల్లి రాఘురావు, జేసీఎస్ అధ్యక్షుడు టి నరేష్, స్థానిక నేతలు చింతల శ్రీనివాసరావు, షేక్ శ్రీనువలి, అధికారులు పాల్గొన్నారు.

ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చిన సీఎం జగనన్న..

వేటపాలెం: దేశ చరిత్రలో ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చిన ఏకైక సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాత్రమే అని ఆర్‌బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని దేశాయిపేట–2 పరిధిలో చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి, నియోజకవర్గం ఇన్‌చార్జి కరణం వెంకటేష్ ఆదేశాల మేరకు 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, ఎంపీ డీవో కే నేతాజీ, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి లేళ్ల శ్రీధర్, కట్టా జార్జి శ్యామేలు, అందే కృష్ణ, ఖాదర్, ఆవుల అశోక్, దంతం హనుమంతరావు, జమ్మి ప్రసాద్‌రెడ్డి, పృథ్వీ చంద్రమోహన్, పిట్లు హనుమంతరావు, సాలేహ, బడుగు రత్నకిషోర్, మధుర రవి పాల్గొన్నారు.

➤ మార్టూరు మండలంలోని ద్రోణాదుల గ్రామ సచివాలయ–1 పరిధిలో వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులు ' వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలో లబ్ధిదారులకు అందజేసిన రూ.29 కోట్ల విలువైన సంక్షేమ పథకాల వివరాలతో కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంకాయలపాటి భాగ్యారావు, పంచాయతీ కార్యదర్శులు తన్నీరు శ్రీనివాసరావు, మీరావలి, మండల పార్టీ అధ్యక్షుడు పఠాన్ కాలేషావలి, ఎంపీటీసీ పల్లపాటి ఏసోబు, నాయకులు కొర్నేలు, ఇమ్మానియేలు, మురళి, మౌలాలి, జీ రవిచంద్, జీ మస్తాన్‌వలి, మైలా చిననాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ పాలనలో అర్హులందరికీ లబ్ధి

చీరాల: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. గురువారం పట్టణంలోని 19,15 వార్డుల కౌన్సిలర్లు మించాల సాంబశివరావు, దాసరి శారదల ఆధ్వర్యంలో సచివాలయ పరిధిలో పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ సూచనలతో ఆంధ్రప్రదేశ్‌కి జగనన్న ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కౌన్సిలర్ మించాల సాంబశివరావు మాట్లాడుతూ 19వ వార్డు పరిధిలో సంక్షేమ పథకాలు ద్వారా రూ.14.56 కోట్ల మేర లబ్ధి, అలానే 15వ వార్డు పరిధిలో రూ.9.84కోట్లు మేర లబ్ధిదారులకు నేరుగా అందించామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, పార్టీ పట్టణ 1,2 అధ్యక్షులు కొండ్రు బాబ్జి, గుంటూరు మాధవరావు, వాణిజ్య విభాగం అధ్యక్షుడు చీమకుర్తి బాలకృష్ణ, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్.అనిల్, కౌన్సిలర్లు గుంటూరు ప్రభాకరరావు, మల్లెల లలిత, గోలి జగదీష్, పార్టీ నాయకులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు. అలానే పట్టణంలోని పేరాల శివాలయం సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనన్న ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, పట్టణ అధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి శిఖా సురేష్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కోలా శివ, కౌన్సిలర్లు గుంటూరు ప్రభాకరరావు, బత్తుల అనిల్, కంపా అరుణ్, కె.యానాదిరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

➤ దేవాంగపురి–2 సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనన్న ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు ఆసాది అంకాలరెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బుర్ల సాంబశివరావు, జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు ఎన్.రాజ్‌కుమార్, మాజీ వైస్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, పి.ధనుంజయ, పి.శ్రీనివాసరావు, గుంటూరు వెంకటసుబ్బారావు, షేక్ మస్తాన్, బిట్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చినగంజాం: మండలంలోని గొనసపూడి గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కే స్వరూపరాణి, వైస్ ఎంపీపీ కాటుకూరి బాబురావు, కేవీ సుబ్బారావు చౌదరి, ఎంపీటీసీలు ఆమంచి వెంకట సుబ్బారావు, కొండూరి గోవింద్, ఎస్ సుబ్బారెడ్డి, మారెళ్ల రామకృష్ణ, మండల ఎస్సీ సెల్,బీసీ సెల్ కన్వీనర్‌లు పాదర్తి ప్రకాష్, వీవీఆర్ ప్రసాద్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

➤ ఇంకొల్లు మండలంలోని ఇడుపులపాడు సచివాలయం–1లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం గురువారం మండల కన్వీనర్ బండారు ప్రభాకరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ షేక్ మస్తాన్‌వలి, సర్పంచ్ బండారు సుమతి, జక్రయ్య, నూతలపాటి బలరాం, ఎంపీటీసీలు గుంజిబాబు, రావి స్వాములు, పీఏసీఎస్ చైర్మన్ అంబటి హరనాథ్‌బాబు, నాయకులు కీసర వెంకటేశ్వరరెడ్డి, జాగర్లమూడి శ్రీను, ఆరే రాఘవేంద్ర, ఆరే అంకిరెడ్డి, ఎంపీడీఓ రాజ్యలక్ష్మి, ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు, కార్యదర్శి శేషగిరిరావు, వలంటీర్‌లు పాల్గొన్నారు.



గొనసపూడిలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు



ఇడుపులపాడులో మాట్లాడుతున్న కన్వీనర్ ప్రభాకరరావు



తిమ్మాయపాలెంలో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలి

- విద్యార్థులతో భారీ ర్యాలీ



ర్యాలీలో మాట్లాడుతున్న తహశీల్దార్ ప్రభాకరరావు

చీరాల టౌన్: రాజ్యాంగం కల్పించిన ఓటు వజ్రాయుధం వంటిది.. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కు పొందడంతో పాటుగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని చీరాల నియోజకవర్గ ఎన్నికల అధికారి, చీరాల ఆర్డీవో పి.స రోజిని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం చీరాల ఆర్డీవో కార్యాలయం నుంచి పట్టణంలోని గడియార స్తంభం సెంటర్ వరకు కళాశాలల విద్యార్థులు, రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీసు, ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, సిబ్బంది, కలిసి ఓటు హక్కు, నమోదుపై అవగాహన ర్యాలీ చేశారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతుతూ.. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ పొందాలన్నారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవడం వలనే ప్రజాప్రతినిధులను ఎన్నుకోవచ్చన్నారు. వజ్రాయుధమైన ఓటును వినియోగించుకోవడం వలన ప్రభుత్వం ఏర్పాటవుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన ఓటును అమ్ముకోకుండా నీతివంతమైన వ్యక్తినే ప్రజాప్రతినిధిగా ఎన్నుకునే ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈనెలలో జరిగే ప్రత్యేక ఓటరు నమోదులో యువతీ, యువకులు విధిగా ఓటు హక్కు పొందాలన్నారు. ప్రత్యేక ఓటు నమోదులో బీఎల్వోలతో పాటుగా ఆన్‌లైన్ చేస్తారని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, ఈడీటీ ఆదినారాయణ, ఆర్ఐలు అరున్, శేఖర్, శ్రీకాంత్, ట్రాఫిక్ ఎస్సై గోపి, వీఆర్వోలు, విద్యార్థులు పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు

చీరాల టౌన్: మండలంలోని ఆరు గ్రామ పంచాయతీల్లో ఖాళీగా ఉన్న 8 వలంటీర్ పోస్టులకు అర్హులైన వారు ఈనెల 4లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో కె.నేతాజీ సూచించారు. మండలంలోని రామకృష్ణాపురంలో–2, విజయనగర్‌కాలనీలో–1, గవినివారిపాలెంలో–1, చీరాల నగర్‌లో–1, దేవాంగపురిలో 2, గాంధీనగర్‌లో–1 వలంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని రిజర్వేషన్లు, విద్యార్హతల ప్రకారం అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 7న ఇంటర్వ్యూలు చేసి 13న నియామక పత్రాలు అందిస్తామని ఎంపీడీవో నేతాజీ తెలిపారు.

కారంచేడు: మండల కేంద్రమైన కారంచేడులో అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్థులు వలంటీర్ల కోసం అర్జీలు పెట్టుకోవాలని ఎంపీడీఓ పీ లక్ష్మీ నారాయణ ఒక ప్రకటలో తెలిపారు. కారంచేడు, సచివాలయ పరిధిలో–2 ఎస్టీ జనరల్, ఓసీ మహిళ, కారంచేడు–2 సచివాలయ పరిధిలో–2 ఎస్సీ మహిళ, బీసీ మహిళ నుంచి అర్జీలు కోరుతున్నామన్నారు.

అమరవీరుల త్యాగాలు నేటి తరానికి ఆదర్శం



నందిగుంటపాలెంలో త్యాగమూర్తులకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు



మైలవరంలో గురజాడ చిత్రపటానికి పూలమాల వేస్తున్న విద్యార్థులు

కారంచేడు: అమరవీరుల త్యాగాలు నేటి తరాలకు ఎంతో ఆదర్శంగా ఉండాలని ఎంఈఓ ఎంవీ సత్యన్నారాయణ అన్నారు. గురువారం ఆయన మండల విద్యావనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గురజాడ అప్పారావు, జగదీష్ చంద్రబోస్‌ల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని కారంచేడు, కుంకలమర్రు మొయిన్, సీసీ, స్వర్ణ, ఆదిపూడి, దగ్గుబాడు, నందిగుంటపాలెంలలో గురజాడ, చంద్రబోస్ చిత్రపటాలకు ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులర్పించారు. కార్యక్రమంలో శివరామకృష్ణ ప్రసాద్, రమాదేవి, నాగమణి పాల్గొన్నారు.

అద్దంకి/అద్దంకి రూరల్: సంఘ సంస్కర్త గురజాడ అని హెచ్ఎం ఎస్ నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని మైలవరం గ్రామ పాఠశాలలో గురజాడ అప్పారావు వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

➤ అద్దంకి రోటరీక్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో స్థానిక క్లబ్ కార్యాలయంలో గురజాడ అప్పారావు వర్ధంతి ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా గురజాడ అప్పారావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు భాషకు గురుజాడ చేసిన సేవలను కొనియాడారు. రోటరీక్లబ్ అధ్యక్షుడు మాల్లాది శ్రీనివాసరావు, సెక్రటరీ చప్పిడి వీరయ్య, ట్రెజరర్ కొల్లా భువనేశ్వరీ, అసిస్టెంట్‌గవర్నర్ అద్దంకి లెవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

- అజెండాలోని 59 అంశాలు ఆమోదం

చీరాల: పట్టణంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. గురువారం మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. చైర్మన్ జంజనం శ్రీనివాసరావు మాట్లాడతూ పట్టణంలోని అన్ని వార్డులను అభివృద్ధి చేసేందుకు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రోడ్లు, డ్రైన్లు వంటివి అవసరమైన మేరకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలానే దోమల వ్యాప్తిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన పారిశుద్ధ్య నిర్వహణపై శానిటరీ ఇన్‌స్పెక్టర్ కొండయ్యకు సూచనలు చేశారు. రాత్రి వేళల్లో ఫాగింగ్ చేయించాలన్నారు. శివారు ప్రాంతాల్లో దోమల బెడద ఎక్కువగా ఉన్నందున పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. అలానే కౌన్సిలర్ మామిడాల రాములు మాట్లాడుతూ మార్కెట్ సెంటర్‌లో తోపుడు బండ్లు ఎక్కువగా ఉండడంతో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని, సమస్యను పరిష్కరించాలన్నారు. అనంతరం అజెండాలోని 59 అంశాలను కౌన్సిల్ ఆమోదించింది. సమావేశంలో కమిషనర్ కె. రామచంద్రారెడ్డి, డీఈ యేసయ్య, ఏఈలు కట్టా రవికుమార్, శైలజ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దాలి



కొణిదెనలో మాట్లాడుతున్న ఎంఈవో

బల్లికురవ: విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శిక్షణతో తీర్చిదిద్దాలని ఎంఈవో 1,2 వస్త్రాం నాయక్, రమేష్‌బాబు కోరారు. గురువారం కొణిదెన వైదన ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల్లో మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంగ్లిషు మీడియంలో విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు కాంప్లెక్స్ సమావేశాలు దోహద పడతాయన్నారు. కాంప్లెక్స్ చైర్మన్‌లు కేబీ వెంకటేశ్వరరావు, మారుతి, సెక్రటరీలు సీఆర్‌పీలు పాల్గొన్నారు.

ఎస్సీల భూములపై విచారణ



అర్జీదారుల నుంచి వివరాలు సేకరిస్తున్న ఆర్ఐ ప్రేమకుమార్

పర్చూరు (చినగంజాం): భూ సేకరణ నుంచి ఎస్సీ భూములను మినహాయించాలని కోరుతూ సోమవారం స్పందన కార్యక్రమంలో ఇచ్చిన ఆర్జీపై గురువారం పర్చూరు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బత్తుల ప్రేమ్‌కుమార్ గురువారం విచారణ నిర్వహించారు. తన విచారణలో బాగంగా అర్జీదారుల నుంచి స్టేట్ మెంట్‌ను తీసుకున్నారు. అర్జీదారులు ఇచ్చిన వివరాల మేరకు పిడుగురాళ్ల, ఓడరేవు జాతీయ రహదారికి సేకరిస్తున్న భూమికి సంబంధించి ప్రభుత్వం 1994లో మంజూరు చేసిన ఇళ్ల స్థలాలు సేకరిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే ప్రతి ఇంటిలో రెండేసి కాపురాలు ఉంటున్నాయని అందువల్ల భవిష్యత్‌లో ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. వీలైతే జాతీయ రహదారిని మార్చాలని లేదా సదరు భూసేకరణ నుంచి ఎస్సీలమైన మా ఇళ్ల స్థలాలను తొలగించాలన్నారు. లేదా సదరు భూమికి బదులుగా నష్టపరిహారం చెల్లించాలని వేరొక భూమి కేటాయింపు మంజూరు చేసి న్యాయం జరిగించాలని వారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ సభ్యులు శ్రీనివాసరావు, నలిగల కిషోర్, గద్దె జాన్ తదితరులు పాల్గొన్నారు.

కారు బోల్తా, తహశీల్దార్ కుటుంబానికి గాయాలు



ప్రమాదానికి గురైన వెంకటరెడ్డి కారు

మార్టూరు: స్థానిక జాతీయ రహదారిపై కోలలపూడి వద్ద బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గతంలో మార్టూరు తహశీల్దార్‌గా పనిచేసిన ఈదా వెంగకటరెడ్డి కుటుంబం స్వల్ప గాయాలతో బయట పడింది. హైవే అంబులెన్స్ సిబ్బంది వివరాల మేరకు.. గతేడాది మార్టూరు నుంచి బదిలీపై వెళ్లిన తహశీల్దార్ వెంకటరెడ్డి ప్రస్తుతం అమరావతి సచివాలయంలో విధులు నిర్వహిస్తూ గుంటూరులో నివాసముంటున్నాడు. బుధవారం రాత్రి తన భార్యతో గుంటూరు నుంచి తన స్వగ్రామం జే పంగులూరు మండలం బూదవాడకు బయలుదేరాడు. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో నిద్రమత్తులో కోలలపూడి జాతీయ రహదారి పక్కన గల డివైడర్‌ను ఢీకొట్టడంతో కారు బోల్తా కొట్టింది. విషయం తెలుసుకున్న హైవే అంబులెన్స్ సిబ్బది ప్రమాద స్థలానికి చేరుకొని వారికి ప్రథమ చికిత్స అందించారు. హైవే సిబ్బంది కారును రహదారి పక్కకు తరలించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

సీఐగా శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ



ఆమంచిని కలిసిన సీఐ శ్రీనివాసరావు

ఇంకొల్లు (చినగంజాం): ఇంకొల్లు సర్కిల్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా బత్తుల శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేసిన సీఐ వీ సూర్యనారాయణ బాపట్ల స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు. సీఐ శ్రీనివాసరావును ఇంకొల్లు, కారంచేడు ఎస్సైలు ఎస్కే నాయబ్ రసూల్, శ్రీనివాసరావులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఇంకొల్లు సర్కిల్ పరిధిలో లా అండ్ ఆర్డర్‌ను సక్రమంగా జరిగే విధంగా చూస్తానని ఆయన తెలియజేశారు. సీఐగా బాధ్యతలు చేపట్టిన బత్తుల శ్రీనివాసరావు పర్చూరు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.

షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం



ఉప్పుమాగులూరులో అగ్నికి ఆహుతైన పూరిల్లు

బల్లికురవ: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఓ పూరిల్లు అగ్నికి ఆహుతైంది. ఈఘటన గురువారం ఉదయం బల్లికురవ మండలంలోని ఉప్పుమాగులూరు గ్రామంలో జరిగింది. అందిన సమాచారం ప్రకారం గ్రామానికి చెందిన యాకసిరి మహేష్ సుబాబుల్ కొట్టించే మేస్త్రీ. తోటి కార్మికులకు డబ్బు ఇచ్చేందుకు రూ.1 లక్ష నగదు ఇంట్లోనే ఉంచుకున్నాడు. షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగటంతో నగదుతో పాటు మూడు సవర్ల బంగారం, గృహోపకరణాలు, కట్టు బట్టల మినహా పూర్తిగా అగ్నికి ఆహుతైయ్యాయి. పరిసర గృహాలకు మంటలు వ్యాప్తి చెందకుండా గ్రామస్తులు అదుపులోకి తెచ్చారు.

చిన్న నక్కలపాలెంలో నేత్రదానం

ఇంకొల్లు (చినగంజాం): మండలంలోని చిన్ననక్కలపాలేనికి చెందిన బాచిన అక్కారావు (70) గురువారం చనిపోవడంతో అతని నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. భార్య చిన్నామ్మాయి, కుమారులు వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, కుటుంబ సభ్యులు అంగీకారంతో శంకర నేత్రాలయ వైద్యులు దాత కార్నియాలను సేకరించారు. ఇంకొల్లు రోటరీ క్లబ్ అవయవదాన కమిటీ సభ్యులు సోమేపల్లి రామ్మోహనరావు, జెట్టి వెంకటేశ్వర్లు, క్లబ్ అధ్యక్ష, కోశాధికారులు కరి కమలేశ్వరరావు, చుండి సాంబశివరావులు దాత కుటుంబ సభ్యులను అభినందించారు.